# Visit of Hon’ble Vice President of India to Qatar

November 21, 2022

## ఖతార్‌లో గౌరవనీయ ఉప రాష్ట్రపతి పర్యటన

నవంబర్ 21, 2022

1. స్టేట్ ఆఫ్ ఖతార్ అమిర్ గౌరవనీయ షేక్ తమిమ్ బిన్ హమద్ అల్ థానీ ఆహ్వానం మేరకు భారత ఉప రాష్ట్రపతి గౌరవనీయ శ్రీ జగ్‌దీప్ ధన్‌కర్ (హెచ్‌వీపీఐ) 2022 నవంబర్ 20-21 మధ్య ఖతార్‌ను సందర్శించారు. నవంబర్ 20న ఫిఫా (FIFA) ప్రపంచ కప్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నవంబర్ 21న భారతీయ కమ్యూనిటీని కలిశారు.

2. ఖతార్ చేరిన తర్వాత విమానాశ్రయంలో హెచ్‌వీపీఐకి ఖతార్ రాచకుటుంబీకుడైన సహాయ మంత్రి గౌరవనీయ షేక్ ఫహాత్ బిన్ ఫైసల్ అల్-థానీ సాదర స్వాగతం పలికారు.

3. స్టేట్ ఆఫ్ ఖతార్ అమిర్ గౌరవనీయ షేక్ తమిమ్ బిన్ హమద్ అల్ థానీతో పాటు ఇతర ప్రముఖులతో కలిసి హెచ్‌వీపీఐ ప్రపంచ కప్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఖతార్ అమిర్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్, తఫిఫా ప్రెసిడెంట్, ఐఓసీ ప్రెసిడెంట్‌తో పాటు పలువురు ప్రపంచ నేతలతో మాట్లాడారు.

4. పర్యటన సందర్భంగా వ్యాపారవేత్తలు, వివిధ భారతీయ కమ్యూనిటీ సంస్థలకు చెందిన సీనియర్ సభ్యులు, విద్యావేత్తలు, వైద్యులు మరియు బ్లూ కాలర్ వర్కర్లతో సహా భారతీయ కమ్యూనిటీకి చెందిన పలువురు ప్రముఖులను హెచ్‌వీపీఐ కలిశారు.

5. భారతీయ కమ్యూనిటీ సభ్యుల భారీ సమావేశంలో హెచ్‌వీపీఐ ప్రసంగించారు. ఖతార్‌లో నివసిస్తున్న 8,40,000 మంది భారతీయులు తమ వంతుగా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపర్చేందుకు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. వివిధ రంగాల్లో భారత పురోగతిని ఆయన వివరించారు. వచ్చే ఏడాది జనవరిలో జరిగే ప్రవాసీ భారతీయ దివస్ వేడుకల్లో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.

6. హెచ్‌వీపీఐ ఖతార్ నేషనల్ మ్యూజియంను కూడా సందర్శించారు. భారత్, ఖతార్ మధ్య శతాబ్దాలుగా ఉన్న సాంస్కృతిక బంధాలు, ప్రజల మధ్య సంబంధాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

7. 2023 నాటికి ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి ద్వైపాక్షిక సంబంధాలు ప్రారంభమై 50 ఏళ్లు కానున్న నేపథ్యంలో ఈ పర్యటన, భారత్-ఖతార్ ద్వైపాక్షిక స్నేహపూర్వక సంబంధాలకు మరింత తోడ్పాటునివ్వనుంది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 21, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.